
3 లో

ఘోర విమాన ప్రమాదంపై ఎంపీ వద్దిరాజు దిగ్భ్రాంతి


# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)




4 లో

ప్రపంచ స్నూకర్‌కు తెలంగాణ కుర్రాడు


Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక :161 | శుక్రవారం 13 జూన్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695


# కేసీఆర్ కు భారతరత్న అందించాలి

## ఎంపీ వద్దిరాజు

### కర్ణాటక రాయచూరులో ఉద్వేగ భరిత ప్రసంగం

**హైదరాబాద్ బ్యూరో,12 జూన్ (కెరటం న్యూస్):** కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్ట్ నిర్మించి బీడు వారిన రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును భారతరత్న పురస్కారంతో గౌరవించాల్సిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకు భిన్నంగా కాంగ్రెస్ పాలకులు కమిషన్ ఏర్పాటు చేసి కేసీఆర్ ను విచారించడం అక్రమం, అన్యాయం, తీవ్ర అభ్యంతరకరమన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ రికార్డ్ సమయంలో నాలుగేళ్లలోనే పూర్తి చేయించి 2కోట్ల 42లక్షల ఎకరాలకు సమృద్ధిగా నీళ్లిచ్చి చెరువులు, కుంటలు నింపి, భూగర్భ జలమట్టాలను బాగా పెంచి రాష్ట్రాన్ని ఆకుపచ్చగా తీర్చిదిద్దారని ఎంపీ రవిచంద్ర వివరించారు. సమైక్య రాష్ట్రంలో దండుగ అనుకున్న వ్యవసాయాన్ని తెలంగాణ సాధించాక కేసీఆర్ ఆచరణలో పండుగ చేసి నిరూపించారని ఎంపీ వద్దిరాజు తెలిపారు.

2 లో



# విమాన ప్రమాదంపై టీడీపీ నేత కూరపాటి దిగ్భ్రాంతి

**ఖమ్మం బ్యూరో,12 జూన్ (కెరటం న్యూస్):** అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన దుర్ఘటనపై తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ మాజీ అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు తీవ్ర దిగ్భ్రాంతి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన సమయంలో విమానంలో దాదాపు 242 మందికిపైగా ప్రయాణికులు మరణించడం దురదృష్టకరం అన్నారు. అంతేగాక ఈ ఘటనలో విమానం కూలి కొంతమంది వైద్యులు, వైద్యవిద్యార్థులు, గుజరాత్ మాజీ సిఎం విజయ్‌రూపానీ మృతికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంటు అధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వర్లు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. భగవంతుడు మరణించిన వారి కుటుంబాలకు మనోధైర్యాన్ని కలిగించాలని కూరపాటి వెంకటేశ్వర్లు పార్థించారు.




## 'చేతులు దులిపేసుకోవడం మాకు అలవాటు లేదు'.. రేవంత్ సర్కార్‌పై పాయల్ శంకర్ కీలక వ్యాఖ్యలు


2 లో

# గత సర్కార్ బటన్ నొక్కింది తక్కువ.. నొక్కేసింది ఎక్కువ

## వైసీపీపై సీఎం చంద్రబాబు ఫైర్

● డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి పరుగులు ● విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడాం - రైల్వే జోన్ సాధించాం ● అన్నదాతలకు వరం 'సుఖీభవ': రాష్ట్రం రూ.14వేలు - కేంద్రం రూ.6వేలు ● 67 లక్షల మందికి 'తల్లికి వందనం', వైసీపీ 'అమ్మ ఒడి' కంటే రూ.3,500 కోట్లు ఎక్కువ ● అమరావతి, పోలవరం పనులు వేగంగా కొనసాగుతున్నాయ్ ● 9.8 లక్షల ఉద్యోగ అవకాశాలు - విదేశీ సంస్థలతో ఒప్పందాలు ● మీ ఇళ్లల్లో ఆడవాళ్లు లేరా?" - అమరావతి వ్యాఖ్యలపై చంద్రబాబు ఆగ్రహం ● శాంతి భద్రతలకు విఘాతం అంటే వదిలిపెట్టం: సీఎం చంద్రబాబు


2 లో


కేటీఆర్‌పై
2 లో

# ఎమ్మెల్సీ వెంకట్ ఫిర్యాదు

● లా అండ్ ఆర్డర్ కు విఘాతం ● పాడి కౌశిక్ రెడ్డిపై కూడా చర్యలు కోరిన బల్మూరి వెంకట్ ● ● కేటీఆర్ మాటలు బీఆర్ఎస్-కాంగ్రెస్ మధ్య ఘర్షణలకు దారి తీస్తున్నవి ● సోషల్ మీడియాలో బూతులు పెడితే.. మేము స్కాంలు బయట పెడతాం" - బల్మూరి వెంకట్



2 లో

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలి

**న్యూస్ డెస్క్ ,12 జూన్ (కెరటం న్యూస్):** తెలంగాణలో పెద్ద ఎత్తున ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. 36 మంది అధికారులను బదిలీ చేస్తూ సర్కారు నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు

## మెట్రో 2nd ఫేజ్ కు బ్రేక్.. హైకోర్ట్ కీలక ఆదేశాలు

**న్యూస్ డెస్క్ ,12 జూన్ (కెరటం న్యూస్):** హైదరాబాద్ నగరంలో మెట్రో 2nd ఫేజ్ పనులకు బ్రేక్ పడింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు ఎలాంటి పనులు చేపట్టవద్దని హైకోర్ట్ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మెట్రో రెండవ దశ పనుల్లో భాగంగా పాతబస్తీ లోని వారసత్వ కట్టడాల పరిరక్షణ చర్యలపై అధ్యయనం చేయకుండానే మెట్రో పనులు ప్రారంభించడాన్ని సవాలు చేస్తూ.. యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ హైకోర్టులో పిల్ వేసింది.


2 లో

## ఎంఐఎంకు తొత్తుగా కాంగ్రెస్ ప్రభుత్వం

### : ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి


2 లో





# కుప్పకూలిన ఎయిర్ ఇండియా విమానం..

**242 మంది దుర్మరణం**

● విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ సహా 242 మంది మృతి ● టేకాఫ్ తర్వాతే ప్రమాదం ● ఎయిరిండియా విమానం హాస్టల్ భవనంపై కూలిపోయి విపత్తు ● మృతుల్లో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్ పౌరులు ● డీఎన్ఏ పరీక్షల అనంతరం మృతదేహాల గుర్తింపు: ప్రభుత్వ ప్రకటన ● విద్యార్థుల హాస్టల్ కూలిన దృశ్యం హృదయ విదారకంగా మారింది ● పైలట్ మేడే సంకేతం పంపించినా స్పందన లేకపోయినట్లు నివేదికలు ● ప్రమాదానికి ముందు విమానం తక్కువ ఎత్తులో, పక్షి ఢీ కారణమా? ● ప్రాణాలతో పోరాడుతున్న విద్యార్థులు: మెడికల్ కాలేజీలో విషాదం

02

**న్యూస్ డెస్క్ ,12 జూన్ (కెరటం న్యూస్):** అహ్మదాబాద్ విమానాశ్రయంలో ఎయిరిండియా విమాన ప్రమాదం అంతులేని విషాదం మిగిల్చింది. ఆ విమానంలోని ఉన్న గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ సహా 242 మంది మృతిచెందారు. ఈ మేరకు గుజరాత్ ప్రభుత్వం ప్రకటన చేసింది. వీరిలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్ జాతీయులు, ఏడుగురు పోర్చుగల్ పౌరులు, ఒక కెనడియన్ ఉన్నారు. ప్రమాద స్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, డీఎన్ఏ టెస్ట్‌ల అనంతరం మృతదేహాలను గుర్తించనున్నట్టు గుజరాత్ ఆరోగ్య శాఖ అదనపు కార్యదర్శి ధనుంజయ ద్వివేది తెలిపారు. డీఎన్ఏ పరీక్షల కోసం ప్రయాణికుల బంధువులు శాంపిల్స్ ఇవ్వాలని ఆయన కోరారు. డీఎన్ఏ పరీక్షల్లో గుర్తించిన తర్వాతే బంధువులకు మృతదేహాలను అప్పగిస్తామని చెప్పారు. ఇక, విమానం కూలిన మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంలోని ఐదుగురు మెడికోలు దుర్మరణం చెందారు. టెకాఫ్ అయిన తర్వాత విమానం 825 అడుగుల ఎత్తులో నుంచి కూలిపోయిన విమానం.. తొలుత జూనియర్ డాక్టర్ల హాస్టల్, తర్వాత సీనియర్ రెసిడెంట్ల హాస్టల్‌పైకి దూసుకెళ్లింది. ప్రమాదం జరిగే సమయంలో మెడికల్ విద్యార్థులు మెస్‌లో లంచ్ చేస్తుండటంతో వారు గాయపడ్డారు.




# ఇది మార్పు కాదు ఏమార్పు..

### రేవంత్ పాలనపై హరీశ్ రావు


2 లో

**న్యూస్ డెస్క్ ,12 జూన్ (కెరటం న్యూస్):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా మండిపడ్డారు. గ్రామ పంచాయతీలకు నిధుల పంపిణీ అంశాన్ని మరోసారి ప్రస్తావిస్తూ ఆయన ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు. గత 16 నెలలుగా రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు నిధులు అందకుండా ఉండటాన్ని హరీశ్ రావు తీవ్రంగా తప్పుపట్టారు.


2 లో

## అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ పోటీపడుతుంది

● తెలంగాణ దేశంతో కాదు, ప్రపంచంతో పోటీ పడుతోంది ● హైదరాబాద్‌ను ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం ● సీఏలు జాతి నిర్మాణంలో భాగస్వాములు - నైతికతే మీ అసలైన ఆస్తి ● ఫ్యూచర్ సిటీ, మూసీ రివైటలైజేషన్‌తో తెలంగాణ అభివృద్ధిలో మైలురాళ్లు

కెరటం న్యూస్



# కుప్పకూలిన ఎయిర్ ఇండియా విమానం..

మొదటి పేజీ తరువాయి

ఈ విమానం ప్రమాదానికి గల కారణాలు ఏంటి? అనేది తెలియాల్సి ఉంది. అయితే, విమానాన్ని పక్షి ఢీకొట్టడం వల్ల కూడా ఇలా జరిగుండొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

లండన్ వెళ్తున్న ఈ విమానంలో 232 మంది ప్రయాణికులు, 10 మంది సిబ్బంది ఉన్నారు. ప్రమాద స్థలం వద్ద దృశ్యా, హాస్టల్ డైనింగ్ హాల్ గోడను విమానం ఢీకొట్టి వెళ్లినట్టు స్పష్టంగా కనిపిస్తోంది. అలాగే, విద్యార్థుల ప్లేట్లలో ఆహారం కనిపిస్తోంది.

విమానం తక్కువ ఎత్తులో ఎగురుతూ ఉన్నప్పుడు భూమిని ఢీకొనడం, తర్వాత భారీ శబ్దంతో పేలిపోవడం ఒక వీడియోలో ఉంది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పైలట్ మేడే సంకేతాన్ని పంపించారు. ఆ తర్వాత ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ATC) పలుమార్లు సంప్రదించినప్పటికీ ఏలాంటి ప్రతిస్పందన రాలేదని నివేదికలు చెబుతున్నాయి.

విమానాన్ని పైలట్ సమీర్ సబర్వాల్ నడుపుతుండగా.. ఆయనకు 8,200 గంటల ఫ్లయింగ్ అనుభవం ఉంది. ఫస్ట్ ఆఫీసర్ క్లీవ్ కుందార్‌కు 1,100 గంటల అనుభవం ఉంది. DGCA ప్రకటన ప్రకారం, కూలిపోయే ముందు వారు మేడే కాల్ చేశారు. విమానానికి సంబంధించిన మిగతా భాగాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. దట్టమైన పొగ చుట్టుపక్కల కమ్ముకుంది. ఎమర్జెన్సీ సిబ్బంది గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలిస్తున్న దృశ్యాలు వైరల్ అవుతున్నాయి.

ప్రమాద స్థలానికి కనీసం 24 అంబులెన్సులు రాగా.. క్షతగ్రాతులను తరలించడానికి పోలీసులు గ్రీన్ కారిడార్ ఏర్పాటుచేశారు. ప్రమాదంపై పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, ఈ పరిస్థితిని స్వయంగా పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు. అన్ని విమానయాన, అత్యవసర స్పందనా సంస్థలు వేగంగా, సమన్వితంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎయిర్ ఇండియా బాధితుల కోసం ప్రత్యేకంగా హాట్‌లైన్ నెంబర్ 1800 5691 444 ఏర్పాటు చేసింది.

# కేటీఆర్‌పై ఎమ్మెల్సీ వెంకట్ ఫిర్యాదు

**న్యూస్ డెస్క్ ,12 జూన్ (కెరటం న్యూస్):** మాజీమంత్రి కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ఫిర్యాదులో? పేర్కొన్నారు. సీఎంపై వ్యక్తిగతంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలు రాష్ట్రంలో లాండ్ ఆర్డర్ కు విఘాతం కలిగించే విధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. .

హైదరాబాద్ సీసీఎస్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్‌పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫిర్యాదు చేశారు. అనంతరం, ఎమ్మెల్సీ వెంకట్ మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్ ఇష్టానుసారంగా మాట్లాడుతూ సీఎంపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. కేటీఆర్, పాడి కౌశిక్ రెడ్డిలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశాను. బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.. సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కేటీఆర్.. ముఖ్యమంత్రి కూర్చిని గౌరవించాలని మాట్లాడారు. మరి ఇప్పుడు ఆయన బుద్ధి ఏమైంది?.

కేటీఆర్ వ్యాఖ్యలు బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు కొట్లాడుకునే విధంగా ఉన్నాయి. రాష్ట్రంలో లాండ్ ఆర్డర్‌కు విఘాతం కలిగించే విధంగా కేటీఆర్ వ్యాఖ్యలు చేస్తున్నాడు. కింది స్థాయిలో ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలు.. కాంగ్రెస్ కార్యకర్తలు కొట్టుకొని శాంతి భద్రతలకు భంగం కలిగించాలని చూస్తున్నారు. ఆ విషయంపై చర్యలు తీసుకోవాలని సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాం. బాధ్యతాయుత పదవిలో ఉన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన అఫీషియల్ సోషల్ మీడియా హ్యాండిల్ లో ఇలాంటి వ్యాఖ్యలు పోస్ట్ చేశారు.

కేటీఆర్, పాడి కౌశిక్ రెడ్డి వ్యవహారాలపై అసెంబ్లీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్తాం. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలందరికీ సీఎం. ఆయనపై వ్యక్తిగతంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో ఇలాంటి వ్యక్తిగత అనుచిత వ్యాఖ్యలు చేసే వారిపై నియంత్రణ చేయకుంటే.. మేం కూడా మీరు చేసిన స్కాంలు, అరాచకాలపై సోషల్ మీడియాలో ప్రచారం చేస్తాం' అని వ్యాఖ్యలు చేశారు.

# కేసీఆర్ కు భారతరత్న అందించాలి ఎంపీ వద్దిరాజు

## కర్ణాటక రాయచూరులో ఉద్వేగ భరిత ప్రసంగం



మొదటి పేజీ తరువాయి

రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చి, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి రైతుల కష్టాలను కడతేర్చి దేశానికి ఆదర్శంగా నిలిచిన కేసీఆర్ ను భారతరత్న పురస్కారంతో గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా కర్ణాటకలోని రాయచూరులో గురువారం జరిగిన ముగింపు ఉత్సవాలకు ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు సీ.విఠల్, సర్దార్ పుటం పురుషోత్తమ రావు, రౌతు కనకయ్య, ఆకుల రజిత్ కుమార్, మరికల్ పోత సుధీర్ కుమార్, ఊసా రఘు, దివి రాంకుమార్ తదితర ప్రముఖులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాయచూరు మున్నూరుకాపు సమాజం అధ్యక్షులు బెల్లం నర్సారెడ్డి, ముంగారు సాంస్కృతిక రాయచూరు అధ్యక్షులు , మాజీ ఎమ్మెల్యే పాపారెడ్డిల ఆధ్వర్యాన నాలుగు రోజుల పాటు ఈ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఎంపీ రవిచంద్ర, ఆయన సన్నిహితులు కొబ్బరికాయలు కొట్టి పూజలు చేసి ఎడ్ల పందేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కాపులం అంటే కష్ట జీవులమని, రైతు బిడ్డలమని, అన్నదాతలమని చెప్పారు.మున్నూరుకాపు, బలిజ, కాపు, తెలగ, తూర్పు కాపు, ఒంటరి అనే వేర్వేరు పేర్లతో పిలువబడుతున్న మనమందరం అన్నదమ్ముల పిల్లలమేనని పేర్కొన్నారు. మనం దేశంలో గణనీయమైన సంఖ్యలో ఉన్నామని,వచ్చే ఏడాది జరిగే జనగణన-కుల గణన సందర్భంగా మున్నూరుకాపు అని తప్పనిసరిగా నమోదు చేసుకుందామన్నారు. మన పిల్లల్ని విద్యావంతులుగా తీర్చిదిద్దుకుంటూ వ్యాపార, రాజకీయ రంగాలలో కూడా ముందడుగు వేయాల్సిన అవసరం ఉందని ఎంపీ రవిచంద్ర చెప్పారు. మున్నూరు కాపులం ఇతర బీసీ కులాల వారితో స్నేహంగా ఉంటూ, పరస్పర సహకారంతో రాజ్యాధికారం దిశగా వడివడిగా అడుగులేద్దామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో శాంతిభద్రతలు సజావుగా ఉండడం, సరళీకరణ విధానాలతో పెట్టుబడులు తరలివచ్చి హైదరాబాద్ గొప్పగా అభివృద్ధి చెందిందని తెలిపారు.ఏరువాక పౌర్ణమి సందర్భంగా 25 ఏండ్ల నుంచి ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తున్న పాపారెడ్డికి తెలంగాణ మున్నూరుకాపు సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నదని, ఇదేవిధంగా మరో 25 సంవత్సరాలు జరుపుతూ నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు. పాపారెడ్డి, నర్సారెడ్డిలు రవిచంద్ర, విఠల్, పురుషోత్తమ రావు,కనకయ్య,రజిత్ కుమార్, సుధీర్ కుమార్, రఘు, రాంకుమార్, డాక్టర్ పీఏల్‌ఏన్ పటేల్, భేతి శ్రీధర్, కొట్టే వెంకట నారాయణ తదితర ప్రముఖులను పూలమాలలు, శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన ఎడ్ల పోటీలలో విజేతలుగా వాటి యజమానులకు ఎంపీ వద్దిరాజు, పాపారెడ్డిలు నగదు బహుమతులు అందజేశారు. ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో చౌకీమఠ్ జగద్గురు సిద్ధలింగ మహాస్వామి, స్థానిక ఎమ్మెల్యే శివరాజ్ పాటిల్, గద్వాల శాసనసభ్యులు కృష్ణమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గత సర్కార్ బటన్ నొక్కింది తక్కువ.. నొక్కేసింది ఎక్కువ: వైసీపీపై సీఎం చంద్రబాబు ఫైర్

**న్యూస్ డెస్క్ ,12 జూన్ (కెరటం న్యూస్):** డబుల్ ఇంజిన్ సర్కారుతోనే రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. ఇవాళ ఆయన పోరంకిలో కూటమి ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా 'సుపరిపాలనతో తొలి అడుగు' పేరుతో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏడాది పాలన, భవిష్యత్తు ప్రాణాళికపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది గడిచిందని తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కారుతోనే ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని కామెంట్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడామని, అదేవిధంగా విశాఖ రైల్వే జోన్‌ను సాధించుకున్నామని తెలిపారు. రాజధాని అమరావతితో పాటు పోలవరం ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు.

పదేళ్లలో రాని పెట్టుబడులు ఈ ఒక్క ఏడాదిలో వచ్చాయని సీఎం చంద్రబాబు తెలిపారు. 9.8 లక్షల మందికి ఉద్యోగావకాశాల కోసం వివిధ విదేశీ పారిశ్రామిక, ఐటీ సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నామని అన్నారు. సంపద సృష్టిస్తామని, ఆదాయాన్ని పెంచుతామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం తమకు రెండు కళ్లు అని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో చెప్పినవే కాకుండా.. చెప్పనివి కూడా చేస్తున్నామని తెలిపారు. సూపర్ సిక్స్‌లో కీలకమైన 'తల్లికి వందనం' అమలు చేస్తున్నామని అన్నారు.

42 లక్షల మందికే వైసీపీ సర్కార్ 'అమ్మ ఒడి'

చెప్పినట్లుగానే ఎంత మంది పిల్లలు ఉంటే.. అంత మందికి 'తల్లికి వందనం' ఇస్తున్నామని.. ముఖ్యంగా మహిళామణులు ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. తల్లికి వదనం ద్వారా 67 లక్షల మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. అయితే, 42 లక్షల మందికి మాత్రమే గత ప్రభుత్వం 'అమ్మ ఒడి' ఇచ్చిందని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం పోలిస్తే రూ.3,500 కోట్లు అదనంగా 'తల్లికి వందనం' పథానికి ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. తల్లి లేని పిల్లలకు తండ్రా లేదా సంరక్షకుల ఖతాల్లో అధికారులు నగదు జమ చేస్తారని క్లారిటీ ఇచ్చారు. అనాథ పిల్లలకు కూడా ఈ పథకం వర్తింపజేస్తున్నామని చంద్రబాబు తెలిపారు.

అన్నదాత సుఖీభవ పథకం రైతన్నలకు వరం..

'అన్నదాత-సుఖీభవ' పథకం కింద రైతులకు ఏడాదికి రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, రూ.6 వేలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. గత ప్రభుత్వం కంటే తాము ఒక్కొకరికి రూ.6,500 అదనంగాద ఇస్తున్నామని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం రైతన్నలకు వరంగా మారిందని పేర్కొన్నారు. ఇక మత్స్యకార భరోసా కింద రూ.150 కోట్లు అదనంగా విడుదల చేశామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పెన్షన్ల కింద ఏడాదికి రూ.21 వేలు ఖర్చు చేస్తే.. తమ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదే రూ.34 వేలు కోట్లు ఇచ్చిందని అన్నారు. వైసీపీ నాయకులు బటన్లు నొక్కామంటూ చెప్పకుంటున్నారని.. అందులో వారు నొక్కేసిందే ఎక్కవ అంటూ సెటైర్లు వేశారు. 20 లక్షల మందిక ఉపాధి కల్పనే తమ లక్ష్యమని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్, నిరుద్యోగ భృతిపై కూడా అధ్యయనం చేస్తున్నామని, %ూ%4 ద్వారా పేదలను.. కడు పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

మీ ఇళ్లల్లో ఆడవాళ్లు లేరా...

అమరావతి రాజధానిని రాజధానిని వేశ్యల రాజధాని అంటూ చేసిన కామెంట్స్‌పై అంటూ సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇళ్లల్లో ఆడవాళ్లు లేరా అని ప్రశ్నించారు. పవిత్రమైన రాజధానిపై ఇలాంటి మాటలు మాట్లాడుతారా అంటూ ధ్వజమెత్తారు. మహిళలకు మర్యాద ఇచ్చి పుచ్చుకోవాలని హితవు పలికారు. మహిళలను కించపరిచిన విషయాన్ని డైవర్ట్ చేయడానికే జగన్ పొదిలికి వెళ్లాడని ఆక్షేపించారు. నాడు బాబాయ్‌ని చంపి.. తమ చేతుల్లో కత్తి పెట్టే ప్రయత్నం చేశారని మండి పడ్డారు. తెనాలిలో గంజాయి బ్యాచ్‌కు పోలీసులు బుద్ధి చెబితే.. వారిని మాజీ సీఎం వెళ్లి పరమర్శించడంతో యువతకు ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే.. చూస్తూ ఊరుకోనని.. ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని సీఎం చంద్రబాబు వైసీపీకి నేతలు, శ్రేణులకు మాస్ వార్నింగ్ ఇచ్చారు.

# 'చేతులు దులిపేసుకోవడం మాకు అలవాటు లేదు'.. రేవంత్ సర్కార్‌పై పాయల్ శంకర్ కీలక వ్యాఖ్యలు



**న్యూస్ డెస్క్ ,12 జూన్ (కెరటం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా నట్టేట ముంచిందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో 10 సంవత్సరాలు బీఆర్ఎస్ పరిపాలన వల్ల రైతులు ఒకరకమైన బాధలో ఉన్నారు. ఏడాదిన్నర క్రితం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కానీ రైతుల కష్టాలు మాత్రం తీరడం లేదు. పార్టీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి రైతులకు చాలా హామీలు ఇచ్చారు.. తీరా అధికారంలోకి వచ్చాక అన్నీ విస్మరించి కాలయాపన చేస్తున్నారు. రైతుభరోసా రావట్లేదు.. రుణమాఫీ పూర్తిగా కాలేదు.. కానీ రుణమాఫీ పూర్తిగా చేశామని చెప్పుకుంటున్నారు. ఇది సరైన పద్ధతి కాదని పాయల్ శంకర్ సీరియస్ అయ్యారు. వర్షాకాలం ప్రారంభమయ్యాయి.. గ్రామాల్లో వ్యవసాయ పనులు కూడా మొదలయ్యాయి.. ప్రభుత్వం ఇప్పటివరకు రుణమాఫీ చేయలేదని మండిపడ్డారు. అప్పు పుట్టట్లేదు.. డబ్బులు ఎక్కడి నుంచి తీసుకొచ్చి ఇవ్వాలని స్వయంగా సీఎం మాట్లాడటం ఏంటి.. ఇలాంటి మాట్లాడితే రైతుల్లో భరోసా నింపగలమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులు సంతోషంగా ఉంటారని అనుకున్నారు. కానీ బీఆర్ఎస్ ఎదుర్కొన్న పరిస్థితులను మించి ఇప్పుడు అనుభవిస్తున్నారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ రైతుల కోసం ఎంతో చేస్తున్నారు. ఫసల్ బీమా యోజన అనే గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టారు.. ఈ పథకం వల్ల దేశంలోని రైతులు సంతోషంగా ఉన్నారు.. కానీ గతంలో పదేళ్ల పాలనలో ఉన్న బీఆర్ఎస్ కేవలం ఒక్క సంవత్సరం మాత్రమే ఫసల్ బీమాలో భాగస్వామ్యం అయింది. మిగతా తొమ్మిది సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఇవ్వలేదని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఫసల్ బీమా పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు.కాళేశ్వరం కమిషన్ విషయంలో కేసీఆర్‌ను బహిరంగంగా విచారణచ చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం కరప్షన్స్ అన్నీ వెలుగులోకి రావాలంటే సీబీఐ దర్యాప్తే సరైనదని స్పష్టం చేశారు. ఈ అంశంలో కేసీఆర్‌కు కాంగ్రెస్ క్లీన్ చిట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తుందేమోననే అనుమానం కలుగుతోందని ఆరోపించారు. ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పదే పదే కేంద్రం రాష్ట్రప్రభుత్వానికి సహకరించడం లేదని మాట్లాడటం కరెక్ట్ కాదు. కాంగ్రెస్ నేతల్లా హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక చేతులు దులుపుకోవడం తమకు అలవాటు లేదని అన్నారు.

# ఇది మార్పు కాదు ఏమార్పు.. రేవంత్ పాలనపై హరీశ్ రావు

**న్యూస్ డెస్క్ ,12 జూన్ (కెరటం న్యూస్):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా మండిపడ్డారు. గ్రామ పంచాయతీలకు నిధుల పంపిణీ అంశాన్ని మరోసారి ప్రస్తావిస్తూ ఆయన ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు. గత 16 నెలలుగా రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు నిధులు అందకుండా ఉండటాన్ని హరీశ్ రావు తీవ్రంగా తప్పుపట్టారు.

ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యాలయాలకు చెందిన ట్రాక్టర్లను నడిపేందుకు డీజిల్ ఖర్చులూ లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు వాటి తాళాలను ఉన్నతాధికారులకు అప్పగిస్తున్నారంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇక ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా ప్రస్తావించిన హరీశ్ రావు, "కాంగ్రెస్ పార్టీ చెప్పిన మార్పు ఇదేనా రేవంత్ రెడ్డి గారు? ఇది మార్పు కాదు, ఏ మార్పూ కాదు" అంటూ ఎద్దేవా చేశారు.

# తెలంగాణలో భారీగా ఐఏఎస్‌లు బదిలి

మొదటి పేజీ తరువాయి

రెవిన్యూ కార్యదర్శి: లోకేష్ కుమార్
ఇంధనశాఖ కార్యదర్శి: నవీన్ మిట్టల్
రిజిస్ట్రేషన్ కార్యదర్శి : ఆర్ హనుమంతు
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శిగా , గనుల శాఖ అదనపు బాధ్యతలు :ఎన్ శ్రీధర్
డిల్లీ తెలంగాణ భవన్ రెసిడెంట్ కార్యదర్శి :శశాంక గోయిల్
హైదరాబాద్ కలెక్టర్ :హరిచందన దాసరి
నిజామాబాద్ కలెక్టర్ :వినయ్ కృష్ణారెడ్డి
హన్మకొండ కలెక్టర్ :స్నేహశబరీష్
ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శి: జ్యోతి బుద్ధప్రకాష్
తెలంగాణ ఆయిల్ ఫుడ్ ఎండీ: జే శంకరయ్య
ఆర్ అండ్ ఆర్ కమిషనర్ :శివకుమార్ నాయుడు
సమాచార కమిషన్ సెక్రటరి :భారతి లక్‌పతి నాయక్
స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్: ఈ నవీన్ నికోలస్
సాధారణ పరిపాలన విభాగం సంయుక్త కార్యదర్శి :చిట్టెం లక్ష్మి
మహిళా-శిశు సంక్షేమ శాఖ... డైరెక్టర్: సృజన అదనపు బాధ్యతలు
వ్యవసాయ సహకారశాఖ సంయుక్త కార్యదర్శి... విపత్తు నిర్వహణ సంయుక్త కార్యదర్శిగా అదనపు బాధ్యతలు :ఎల్ శివశంకర్
గృహనిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి :వీపీ గౌతమ్
.. సిద్దిపేట కలెక్టర్ :కే హైమావతి
సింగరేణి డైరెక్టర్: పీ గౌతమ్
మత్స్యశాఖ డైరెక్టర్ :కే నిఖిల
పర్యటకశాఖ ఎండీ :వల్లూరి క్రాంతి
ఆరోగ్యశ్రీ హెల్త్ ట్రస్ట్ సీఈవో :పీ ఉదయ్ కుమార్
టీజీపీఎస్సీ కార్యదర్శి: ప్రియాంక ఆల
సంగారెడ్డి కలెక్టర్ :పీ ప్రావీణ్య
మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్: మను చౌదరి
సివిల్ సప్లయిస్ డైరక్టర్ : మజుముల్లాఖాన్
ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
గౌరవ్ ఉప్పల్: తెలంగాణ భవన్ కార్యదర్శి
ఆయుష్ డైరక్టర్: శ్రీకాంత్ బాబు

# మెట్రో 2nd ఫేజ్ కు బ్రేక్.. హైకోర్ట్ కీలక ఆదేశాలు



**న్యూస్ డెస్క్ ,12 జూన్ (కెరటం న్యూస్):** హైదరాబాద్ నగరంలో మెట్రో 2nd ఫేజ్ పనులకు బ్రేక్ పడింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు ఎలాంటి పనులు చేపట్టవద్దని హైకోర్ట్ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మెట్రో రెండవ దశ పనుల్లో భాగంగా పాతబస్తీ లోని వారసత్వ కట్టడాల పరిరక్షణ చర్యలపై అధ్యయనం చేయకుండానే మెట్రో పనులు ప్రారంభించడాన్ని సవాలు చేస్తూ.. యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ హైకోర్టులో పిల్ వేసింది. మెట్రో రెండవ దశ పనుల కారణంగా ఓల్డ్ సిటీలో వారసత్వ కట్టడాలైన చార్మినార్, ఫలక్ నుమా ప్యాలెస్, పురాణి హవేలి, మొగల్పురా టూంబ్ వంటి వాటికి ప్రమాదం పొంచి ఉందని కోర్టుకు విన్నవించారు.

హెరిటేజ్ రక్షణ, పర్యావరణ, పురావస్తు తదితర విభాగల నిపుణులతో కూడిన కమిటీతో అధ్యయనం చేయించాలని తెలిపారు. తెలంగాణ, కేంద్ర పురావస్తు శాఖల అనుమతులు తీసుకున్నాకే పనులు కొనసాగించేలా.. అప్పటి వరకు ఎలాంటి పనులు చేపట్టకుండా ఆదేశాలు జారీ చేయాలని కోర్టును కోరారు. ఈ వాదనలు విన్న ధర్మాసనం.. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి నోటీసులు జారీ చేస్తూ.. అప్పటి వరకు ఎలాంటి పనులు చేపట్టవద్దని హైకోర్ట్ ఆదేశాలిచ్చింది. విచారణను 3 వారాలకు వాయిదా వేసింది.

# ఎంఐఎంకు తొత్తుగా కాంగ్రెస్ ప్రభుత్వం : ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**న్యూస్ డెస్క్ ,12 జూన్ (కెరటం న్యూస్):** ఎంఐఎంకు తొత్తుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బక్రీద్ అనంతరం మైలార్దేవుపల్లిలో జరిగిన సంఘటనలో అరెస్ట్ అయ్యి రిమాండ్ కు తరలించిన యువకులను గురువారం చర్లపల్లి జైలులో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ తో కలిసి గో రక్షక్ కార్యకర్తలను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎంఐఎం తొత్తులుగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ఎంఐఎం కార్యకర్తలను అరెస్టు చేసే దమ్ము కాంగ్రెస్ గవర్నమెంట్ లేదా అని తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి చూస్తుంటే చాలా సిగ్గుచేటు గా ఉందని, ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ రోహింగ్యాలను, బంగ్లాదేశ్ లను పెంచి పోషిస్తుందని అన్నారు.

# అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ పోటీపడుతుంది



**న్యూస్ డెస్క్ ,12 జూన్ (కెరటం న్యూస్):** తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు జాతీయ స్థాయి సిఏ విద్యార్థుల సదస్సులో భాగంగా ముఖ్యోపన్యాసం ఇచ్చారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో భట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. "సిఏఅంటే కేవలం ఉద్యోగం మాత్రమే కాదు, ఇది జాతి నిర్మాణంలో భాగస్వామ్యం. దేశ ఆర్థిక ఆరోగ్య భద్రతను చార్టెడ్ అకౌంట్లు సమర్థంగా నిర్వహిస్తున్నారు," అని చెప్పారు. అనంతరం మాట్లాడుతూ, "మీ నిజాయితీయే మీ అత్యంత విలువైన ఆస్తి. టెక్నాలజీ, ఆటోమేషన్ వేగంగా మారుతున్న ఈ యుగంలో నైతికతకు కట్టుబడి ఉండే అవసరం మరింత పెరిగింది. మీరు చేసే ప్రతి పని నిజాయితీ, సమన్యాయం, బాధ్యతను ప్రతిబింబించాలి," అని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు.భవిష్యత్ తెలంగాణను ప్రపంచ పటంలో నిలపాలనే లక్ష్యంతో, రాష్ట్ర ప్రభుత్వం అనేక మేగాపథకాలపై దృష్టిసారించినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. ముఖ్యంగా, హైదరాబాద్‌ను చార్టెడ్ అకౌంట్లకు ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. "ఇక్కడ ఏఐ పార్క్‌ను ఏర్పాటు చేయనున్నాం. ఐటి, ఫార్మా, టెక్స్టైల్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పార్కుల ద్వారా హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం," అని వివరించారు."తెలంగాణ ఈ రోజు దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతోంది. రీజినల్ రింగ్ రోడ్, మూసీ రివైటలైజేషన్, ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుల వంటి యోచనలతో తెలంగాణ అభివృద్ధిలో మైలురాళ్లుగా నిలుస్తోంది," అని డిప్యూటీ సీఎం వ్యాఖ్యానించారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు భట్టి విక్రమార్క జ్ఞానాన్ని, నైతికతను రెండు చేతుల్లో పట్టుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చార్టెడ్ అకౌంట్ల కృషి తెలంగాణ రైజింగ్ లో భాగస్వామ్యం కావాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్లేలా అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

# ఘోర విమాన ప్రమాదంపై ఎంపీ వద్దిరాజు దిగ్భ్రాంతి



**హైదరాబాద్ బ్యూరో,12 జూన్ (కెరటం న్యూస్):** గుజరాత్ రాజధాని అహ్మదాబాద్ వద్ద చోటుచేసుకున్న ఘోర విమాన ప్రమాద ఘటనపై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ నుంచి లండన్ పయనమైన విమానం కొద్దిసేపట్లోనే ఒక కాలేజీ భవనంపై కుప్పకూలడం, ప్రయాణికులతో పాటు స్థానికులు, మెడికోలు మృతి చెందడం బాధాకరమని తన సంతాప సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ఇటువంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరుగకుండా కేంద్ర ప్రభుత్వం అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా, సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిందిగా ఎంపీ రవిచంద్ర సలహానిచ్చారు. మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని ఎంపీ వద్దిరాజు భగవంతున్ని ప్రార్థించారు.

# మున్నేరు కరకట్ట నిర్మాణాన్ని తొందరగా పూర్తి చేయాలి-సిపిఎం



**ఖమ్మం త్రీ టౌన్,12 జూన్ (కెరటం న్యూస్):** ఖమ్మం మున్నేరు కరకట్ట నిర్మాణాన్ని తొందరగా పూర్తి చేయాలని, మున్నేరు కరకట్ట భూ నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారము చెల్లించాలని సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు స్థానిక గుమస్తాల సంఘ భవనంలో సిపిఎం పార్టీ ఖమ్మం 3 టౌన్ కమిటీ సమావేశం సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వై విక్రమ్, యర్రా శ్రీనివాసరావులు మాట్లాడుతూ గత సంవత్సరం 2024 ఆగస్టులో కురిసిన వర్షాలకు ఖమ్మం మొత్తం కూడా మున్నేరు వరద పొంగి ఖమ్మం 3 టౌన్ ప్రాంతంలో కాలవోడ్డు వెంకటేశ్వర నగర్, పద్మావతి నగర్, మోతీ నగర్ ,పెద్దమ్మ తల్లి గుడి ఏరియా, సుందరయ్య నగర్, ప్రకాష్ నగర్, ఈ ఏరియాలలో మున్నేరు ఉధృతంగా ప్రవహించి ఉప్పొంగి ఇండ్లలోకి నీరు చేరి ఆస్తి నష్టం భారీగా జరిగింది. పేద వర్గాల మొత్తం అక్కడ వాళ్ల సామాన్లు మంచాలు, పరుపులు, ఫ్రిజులు, కూలర్లు, బియ్యం, బట్టలు, ఇలా చాలా రకాలుగా నష్టపోయినారు దానికి కేవలం ప్రభుత్వం 16,500 రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకుంది. సామాన్లు నష్టపోయిన వాటికి నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం పార్టీ పలు రకాలుగా పోరాటాలు చేసింది. అయినా కానీ ఇంత మటుకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందించలేదు. అలాగే ఇండ్లు కూడా కూలిపోయినాయి పహారీ గోడలు అలాగే దారబంధాలు తలుపులు అన్నీ కూడా ఆగం అయిపోయినాయి వాటికి కూడా నష్టపరిహారాన్ని ఇవ్వాలని ప్రభుత్వాన్ని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. కానీ ముగ్గురు మంత్రులు ఉన్న ఈ జిల్లా వారి నష్టపరిహారాన్ని ఇప్పించలేకపోయింది. ఇంకా చాలామందికి 16,500 రూపాయలు కూడా వారి బ్యాంకు ఖాతాలలో వేయలేదు. వెంటనే వారి ఖాతాలలో కూడా 16,500 రూపాయలు వేయాలని సిపిఎం కోరుతుంది. అలాగే మున్నేరు కరకట్ట నిర్మాణం చాలా నత్తనడకన నడుస్తుంది మళ్ళీ వర్షాకాలము వచ్చింది ప్రజలందరూ కూడా మళ్లీ వర్షాలు వస్తే మా పరిస్థితి ఏంటని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. కరకట్ట నిర్మాణం మాత్రం చాలా నెమ్మదిగా జరుగుతా ఉంది. కరకట్ట నిర్మాణం ఒక్క కాంట్రాక్టర్ కి ఇవ్వకుండా కొన్ని మీటర్లు ఇంత దూరం ఒక కాంట్రాక్టర్ కి ఇంకో కాంట్రాక్టర్ కొన్ని మీటర్లు ఇలా ఒక అయిదు ఆరుగురికి కాంట్రాక్టర్లకి కరకట్ట నిర్మాణం పనులు అప్పగిస్తే తొందరగా కరకట్ట నిర్మాణం పూర్తవుతుంది. ఇలా ఒక్కరికి అప్పజెప్పితే కనీసం ఇరువైపులా నిర్మాణం పూర్తి కావాలంటే మూడు నాలుగు సంవత్సరాలు పట్టే అవకాశం ఉన్నది .ఈ మూడు నాలుగు సంవత్సరాలు వర్షాకాలంలో వర్షాలు వచ్చి మళ్లీ మున్నేరు ఉప్పొంగి ఇండ్లలోకి నీరు చేరుతాయి .మళ్లీ ప్రజలు నష్టపోతారు కావున జిల్లా లో ఉన్న ముగ్గురు మంత్రులు ఆలోచించి పనులు తొందరగా పూర్తి అయ్యేటట్లు చూడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు సిపిఎం పార్టీ 3 టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు 31 వ డివిజన్ కార్పొరేటర్ యర్రా గోపి, ప్రతిపాక నాగసులోచన, వ్యాపార వర్గాల నాయకులు బండారు వీరబాబు, పోతురాజు జార్జి, షేక్ సైదులు, యర్రా రంజిత్, షేక్ హిమామ్, శీలం వీరబాబు ,యర్రా మల్లికార్జున్, రంగు హనుమంతచారి, సారంగి పాపారావు, షేక్ బాబు, కన్నెకంటీ శ్రీనివాసచారి, బండారు సునీత, పాశం సైదమ్మ, చీకటిమల్ల శ్రీనివాసరావు, పెద్దోజు ఉపేంద్ర చారి, మద్ది శ్రీను, హెచ్ బుజ్జి, యర్రా సాయికుమార్,సిద్ధల రాజు, తమ్మినేని రంగారావు, రామకృష్ణ, పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి హయంలో పాలేరు అన్నివిధాలా అభివృద్ధి...!

**తిరుమలాయపాలెం మండల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో దయాకర్ రెడ్డి**

**137మందికి సుమారు రూ.45 లక్షలు విలువ చేసే చెక్కుల పంపిణీ**



**తిరుమలాయపాలెం,12 జూన్ (కెరటం న్యూస్):** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హయంలో పాలేరు అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో తిరుమలాయపాలెం మండల లబ్ధిదారుల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ గురువారం జరిగింది. 137 మందికి సుమారు రూ. 45లక్షలు విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఉద్దేశించి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.... అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరిచేర్చిందని పేర్కొన్నారు. అలాగే మంత్రి పొంగులేటి కూడా పాలేరు నియోజకవర్గ ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను సమకూరుస్తున్నారన్నారు. విద్య, వైద్యం, రోడ్లు, విద్యుత్, తాగునీరు, సాగునీరు ఇలా వేటికి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడంలో ముందున్నారని తెలిపారు. తిరుమలాయపాలెం మండలానికి 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రితో పాటు ఐటీఐ కళాశాల కూడా మంజూరైందని పేర్కొన్నారు. త్వరలోనే వీటి నిర్మాణం పూర్తిఅయ్యి మండల ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడా మంగీలాల్, రామసహాయం అరవింద్ రెడ్డి, జడల నగేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి, రాం రెడ్డి, తాటికొండ కిరణ్, లింగన్న, తవడబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

## రాష్ట్ర మంత్రి తుమ్మల



**ఖమ్మం బ్యూరో,12 జూన్ (కెరటం న్యూస్):** నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రివర్యులు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 5వ డివిజన్ ఖానాపురం ప్రాంతంలో పర్యటించి టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 50 లక్షలతో నిర్మించనున్న స్టార్మ్ వాటర్ డ్రెన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రజల సహకారం వల్ల ఖమ్మం నగరం పరిశుభ్రంగా ఉంటుందని, ఈ సహకారం మరింత కొనసాగించాలని మంత్రి కోరారు. ఖమ్మం నగరం ప్రజలకు మాత్రమే చెందుతుందని, కలెక్టర్, ఉన్నతాధికారులు, మంత్రులు మారుతూ ఉంటారని, ప్రజలు మాత్రం తరతరాలుగా జీవితకాలం ఇక్కడే నివసించాలి కాబట్టి మనమంతా మన నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుకోవాలని అన్నారు.నగరంలో పరిసరాల పరిశుభ్రత, పచ్చని చెట్లు ఉండేలా చూడాలని, వీలైన చోట మొక్కలు నాటడం పట్ల ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని అన్నారు. నగరంలో గుడిసెల్లో ఉంటూ అర్హులైన కటిక నిరు పేదలందరికీ మొదటి దశలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. మురికి కాల్వల వెంబడి బతకాల్సిన అవసరం ప్రజలకు లేదని, భూమిలేని నిరు పేదలకు ప్రభుత్వ భూములలో కాలనీలు ఏర్పాటు చేస్తామని అన్నారు. గతంలో వైయస్సార్ కాలని వద్ద పట్టాలు ఇస్తే కొంతమంది వెళ్లమని చెప్పారని, నేడు అదే ప్రాంతం అభివృద్ధి చెంది మల్టీప్లెక్స్ లు కూడా వస్తున్నాయని అన్నారు. బైపాస్ రోడ్డు వేసే సమయంలో ఇక్కడ ఎవరు లేరు ఎందుకు అని విమర్శించారని నేడు ఆ రోడ్డు సరిపోవడం లేదని అన్నారు.నగరంలో పెరుగుతున్న జనాభా ప్రకారం అవసరమైన సౌకర్యాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలు చేయడం పాలకుల బాధ్యతని అన్నారు. డివిజన్ లో ఉన్న ప్రజలు జరుగుతున్న అభివృద్ధి పనులు సక్రమంగా పూర్తి అయ్యేలా పర్యవేక్షించాలని అన్నారు. ఖమ్మం నగరానికి వచ్చే సంవత్సరం మరో 200 నుంచి 300 కోట్లు అభివృద్ధి పనుల నిమిత్తం ప్రభుత్వంచే మంజూరు చేయించడం జరుగుతుందని అన్నారు.కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, 5వ డివిజన్ లో గతంలో కోటి రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్, డ్రెన్ నిర్మాణ పనులు పూర్తి చేశామని, ప్రస్తుతం మరో 50 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ప్రతి ఒక్కరి ఇంటి ముందు సిసి రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులు సక్రమంగా జరుగుతున్నాయో లేదో పర్యవేక్షించాలని అన్నారు. సిసి డ్రెన్ ల మీద ర్యాంపు నిర్మాణం చేయవద్దని, ఎటువంటి ఆక్రమణలు జరగవద్దు అని అన్నారు.రాబోయే వర్షా కాలంలో మురుగునీరు పొంగి పొర్లకుండా 30 మంది పారిశుధ్య కార్మికులు, ట్రాక్టర్, జేసిబితో ప్రతి డివిజన్ లో డ్రెయిన్ శుభ్రం చేస్తున్నామని మేయర్ తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో మట్టి రోడ్డు లేకుండా అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న మున్సిపల్ సిబ్బంది, అధికారులు, ప్రజలకు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. కార్పొరేషన్లు, ఎస్సీ కాలనీలు, కొత్తగా విలీనమైన ప్రాంతాలలో సీసీ రోడ్లు, డ్రెయిన్ నిర్మాణ పనులు చాలా కీలకమని, వీటిని నాణ్యతతో నిర్మించుకునేలా ప్రజలు, ప్రజా ప్రతినిధులు పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ఆర్డీఓ నరసింహా రావు, నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లా, మునిసిపల్ ఇంజినీరింగ్ ఖమ్మం డివిజన్ కార్య నిర్వాహక ఇంజనీర్ వి. రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, కార్పొరేటర్ లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చర్ల ప్రభుత్వ పాఠశాలో బడి బాట



**కామేపల్లి,12 జూన్ (కెరటం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిచడం జరుగుతుందని కామేపల్లి మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా ఉద్యాన అధికారి యం.వి.మధుసూదన్ అన్నారు. ఈరోజు జరిగిన "బడి బాట" కార్యక్రమం సందర్భంగా ముచ్చర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశం నందు మాట్లాడుతూ మీ పిల్లలను కార్పొరేట్ విద్యా సంస్థలలో చదివించకుండా, రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక బోధన పద్దతులు, కంప్యూటర్ విద్య, పుస్తకాలు, యునిఫారం వంటి సౌకర్యాలు కల్పిస్తుందని పేర్కున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకట్, యం.పి.ఓ., ప్రభాకర్ రెడ్డి, హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గుజరాత్ ఘోర విమాన ప్రమాదంపై మాజీ ఎంపీ నామ తీవ్ర విచారం



**హైదరాబాద్ బ్యూరో,12 జూన్ (కెరటం న్యూస్):** గుజరాత్ రాష్ట్ర రాజధాని అహ్మదాబాద్ వద్ద గురువారం మధ్యాహ్నం లండన్ వెళ్తున్న విమానం ఘోర ప్రమాదానికి గురి కావడం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. టేకాఫ్ సమయంలో విమానాశ్రయానికి సమీపాన ఉన్న మెడికల్ కాలేజీ భవనం పైన అది కూలడంతో పలువురు ప్రయాణీకులు, మెడికల్ విద్యార్థులు కూడా ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని నామ పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు నామ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని కేంద్రాన్ని, గుజరాత్ ప్రభుత్వాన్ని ఆయన కోరారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యానివ్వాలని నామ భగవంతున్ని ప్రార్థించారు.

# గుజరాత్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదంపై రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ దిగ్భ్రాంతి



**రామగుండం,12 జూన్ (కెరటం న్యూస్):** గుజరాత్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదంపై రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు లిమక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న విమానం జనావాసాలపై కుప్పకూలిన ఘటన తన హృదయాన్నికలిచివేసిందన్నారు. విమాన ప్రమాదంలో ప్రయాణికులు, స్థానికులు, మెడికోలు మరణించడం అత్యంత దురదృష్టకరం అన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాదాన్ని భరించే శక్తి బాధిత కుటుంబాలకు లభించాలని ప్రార్థించారు. చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# 145 ఏళ్లలో టెస్ట్ క్రికెట్‌లో ఇలా జరగడం ఇదే తొలిసారి!

స్పోర్ట్స్ న్యూస్ ,12 జూన్ (కెరటం న్యూస్): లార్డ్స్ వేదికగా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య బుధవారం వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ మ్యాచ్ ప్రారంభమైంది. బౌలర్లు విజృంభిస్తున్న ఈ మ్యాచ్‌లో ఓ ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. తొలి ఇన్నింగ్సుల్లో ఇరుజట్ల ఒక్కో ఓపెనర్(మొదటి బ్యాటర్) డకౌట్ అయ్యారు. 145 ఏళ్లలో టెస్టు క్రికెట్‌లో ఇంగ్లండ్‌లో ఇలా జరగడం ఇదే తొలిసారి. మొత్తంగా టెస్టు క్రికెట్‌లో ఇలా ఇప్పటి వరకు 10 సార్లు జరిగింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ ప్రారంభించిన ఆస్ట్రేలియాను కగిసో రబాడ నిప్పులు చెరిగే తన బంతులతో హడలెత్తించాడు. అయిదు వికెట్ల విన్యాసంతో అదరగొట్టాడు. అగ్నికి ఆజ్యం తోడైనట్లు మరోవైపు మార్కో యాన్సెన్ మూడు వికెట్లు నేలకూల్చాడు. దీంతో ఆస్ట్రేలియా తన మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 212 పరుగులకే పరిమితమైంది.



తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన దక్షిణాఫ్రికా బ్యాటర్లను కూడా కంగారూ బౌలర్లు దెబ్బ తీశారు. మిచెల్ స్టార్క్ రెండు, పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్ తలో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. దీంతో మొదటి రోజు ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా 43/4 స్కోర్‌తో ఉంది. అయితే ఈ మ్యాచ్‌లో ఓ ఆసక్తికరమైన అంశం చోటుచేసుకుంది. ఆస్ట్రేలియన్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా, దక్షిణాఫ్రికా ఓపెనర్ ఐడెన్ మార్క్రమ్ ఇద్దరూ మొదటి ఇన్నింగ్స్‌లో డకౌట్‌గా వెనుదిరిగారు. 145 ఏళ్లలో టెస్టు క్రికెట్‌లో ఇలా జరగడం ఇదే తొలిసారి. మొత్తంగా రెడ్ బాల్ క్రికెట్‌లో ఇలా ఇప్పటివరకు 10 సార్లు జరిగింది.

మొదటి ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్ల ప్రదర్శన చేసిన కగిసో రబాడ పలు మైలురాళ్లను అందుకున్నాడు. దక్షిణాఫ్రికా తరఫున టెస్ట్‌క్రికెట్‌లో అత్యధిక వికెట్లు కూల్చిన వీరుడిగా నిలిచాడు. రబాడ ఇప్పటివరకు 71 టెస్టుల్లో 332 వికెట్లు తీసుకున్నాడు. ఇంతకుముందు ఈ రికార్డు అలెన్ డోనాల్డ్ పేరిట ఉండేది. అతడు 72 టెస్టు మ్యాచుల్లో 330 వికెట్లు పడగొట్టాడు. రబాడ మరో రికార్డును కొల్లగొట్టాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్‌లో అయిదు వికెట్ల ప్రదర్శన చేసిన రెండో బౌలర్‌గా నిలిచాడు. ఇంతకుముందు న్యూజిలాండ్ బౌలర్ కైల్ జెమీసన్ 2021లో భారత్ మీద ఈ ఫీట్‌ను సాధించాడు.

అలాగే ఐసీసీ టోర్నమెంట్ ఫైనల్స్‌లో అయిదు వికెట్ల ప్రదర్శన చేసిన రెండో బౌలర్‌గానూ రబాడ నిలిచాడు. ఇంతకుముందు 1998లో జరిగిన ఐసీసీ నాకౌట్ ట్రోఫీ ఫైనల్‌లో జాక్వస్ కలిస్ 30/5 ప్రదర్శన చేశాడు. ఐసీసీ నాకౌట్ మ్యాచుల్లో కూడా కగిసో ప్రదర్శన అద్భుతంగా ఉంది. ఇప్పటివరకు ఆడిన ఇలాంటి అయిదు మ్యాచుల్లో 11 వికెట్లు గిరాటేశాడు. ఈ జాబితాలో 14 వికెట్లతో జాక్వస్ కలిస్, 12 వికెట్లతో షాన్ పొలాక్, అలెన్ డోనాల్డ్ ఉమ్మడిగా రబాడ కంటే ముందున్నారు. లార్డ్స్ మైదానంలోనూ రబాడ బౌలింగ్ రికార్డు ఘనంగా ఉంది. ఇప్పటివరకు ఇక్కడ మూడు టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన కగిసో, ఈ మైదానంలో 18 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. సౌతాఫ్రికా తరఫున లార్డ్స్‌లో ఎక్కువ వికెట్లు కూల్చిన రికార్డు ఇంతకుముందు మోర్నే మోర్కెల్ (15 వికెట్లు) పేరిట ఉండేది. ప్రస్తుతం అతణ్ని రబాడ అధిగమించాడు.

# ప్రపంచ స్నూకర్‌కు తెలంగాణ కుర్రాడు



స్పోర్ట్స్ న్యూస్ ,12 జూన్ (కెరటం న్యూస్): ప్రపంచ జూనియర్ స్నూకర్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ కుర్రాడు గడ్డ శ్రీకాంత్ బరిలో దిగనున్నాడు. ఈనెల 19 నుంచి 24 వరకు బహ్రెయిన్‌లో ఈ టోర్నీ జరగనుంది. ఇటీవల బెంగళూరులో జరిగిన జాతీయ స్నూకర్ టోర్నీలో సత్తాచాటిన 18 ఏళ్ల శ్రీకాంత్‌కు భారత జట్టులో చోటు లభించింది. హైదరాబాద్ ఖాజాగూడలోని తెలంగాణ క్యూ స్పోర్ట్స్ సంఘం వాచ్‌మన్ మురళి, కార్యాలయంలో శుభ్రత పనులు చేసే ఎల్లమ్మ దంపతుల కుమారుడే శ్రీకాంత్. “13 ఏళ్ల వయసులో స్నూకర్ ఆడటం మొదలుపెట్టా. సంఘం కార్యదర్శి కాకర్ల అప్పారావు ప్రోత్సాహంతో సాధన ప్రారంభించా. మొదట్లో చాలామంది నన్ను అవమానించారు. స్నూకర్ ఆడే స్థాయి నీది కాదంటూ నిరుత్సాహపరిచారు. కానీ నేనెప్పుడూ పట్టుదల వీడలేదు. కష్టపడి సాధన చేస్తూ, టోర్నీల్లో సత్తా చాటుతూ విమర్శకులకు బదులిచ్చాను. ఇప్పుడు దేశంలో అగ్రశ్రేణి స్నూకర్ ఆటగాళ్లలో ఒకడిగా ఉన్నందుకు గర్వంగా ఉంది. ఈ స్థాయికి చేరుకునేందుకు సహకారం అందించిన తెలంగాణ క్యూ స్పోర్ట్స్ సంఘానికి కృతజ్ఞతలు” అని శ్రీకాంత్ తెలిపాడు.

# ఓటీటీలో ‘నవీన్ చంద్ర’ క్రైమ్ థ్రిల్లర్ సినిమా




మూవీ న్యూస్,12 జూన్ (కెరటం న్యూస్)టాలీవుడ్ హీరో నవీన్ చంద్ర , రాశీసింగ్ జంటగా నటించిన క్రైమ్ థ్రిల్లర్ చిత్రం ‘బ్లైండ్ స్పాట్’ . తాజాగా ఓటీటీ విడుదలపై అధికారికంగా ప్రకటన వచ్చేసింది. మే 9న విడుదలైన ఈ చిత్రం పెద్దగా ప్రేక్షకులకు కనెక్ట్ కాకపోయినప్పటికీ క్రైమ్ కథలను ఇష్టపడే వారిని మెప్పించింది. ఈ సినిమాకు రాకేశ్ వర్మ దర్శకత్వం వహించారు. ఈ సినిమాను మ్యాంగో మాస్ మీడియా రామకృష్ణ వీరపనేని నిర్మించారు. ఈ మూవీలో అలీ రెజా, గాయత్రి భార్గవి, రవి వర్మ తదితరులు నటించారు.

‘బ్లైండ్ స్పాట్’ చిత్రం అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదల కానున్నట్లు ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. జూన్ 13 నుంచి స్ట్రీమింగ్ అవుతుందని అందులో తెలిపారు. ఈ చిత్రంలో ఒక పాత్రే రెండు విభిన్న కోణాల్లో చాలా ఆసక్తిగా దర్శకుడు చూపారు. కథ రొటీన్‌గానే ఉన్నప్పటికీ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డ్రామా అక్కడక్కడ పండుతుంది. టీటీలో చూడతగిన సినిమానే అని చెప్పవచ్చు.

# నవ్వుల తుపాన్‌గా దూసుకొచ్చిన ‘మిత్ర మండలి’ టీజర్..!




మూవీ న్యూస్,12 జూన్ (కెరటం న్యూస్)టాలీవుడ్ యువ నటులు ప్రియదార్శి, రాగ్ మయూర్, విష్ణు ఓయి, ప్రసాద్ బెహారా ప్రధాన పాత్రలలో నటిస్తున్న చిత్రం ‘మిత్ర మండలి’. విజయేందర్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా నుండి తాజాగా టీజర్ విడుదల చేశారు మేకర్స్. కాగా ఈ టీజర్ నాన్ స్టాప్ కామిడితో ప్రతి ఒక్క క్యారెక్టర్ మధ్య ఉన్న కెమిస్ట్రీ, చమత్కారమైన డైలాగ్స్ అన్నీ కలిపి ఒక హిలేరియస్ వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా యువతలో ఈ టీజర్‌కి మంచి స్పందన వస్తోంది.

అలాగే నటి నిహారిక ఎన్ ఎం సాలిడ్ పాత్రలో కనిపించగా. ఈ గ్యాంగ్‌లో వీటీవి గణేష్‌కి ఏదో క్లాష్ ఉంటుంది అనిపిస్తుంది. అలాగే ఆయన పై చూపించిన కొన్ని పేరడీ సన్నివేశాలు కూడా బాగున్నాయి. దాదాపు టాలీవుడ్ స్టార్ కమిడియన్స్ అందరిని ఈ మూవీలో గ్యాదర్ చేశాడు దర్శకుడు. అలాగే సినిమా కెమెరా వర్క్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, ఎడిటింగ్ అన్నీ టీజర్‌లో క్వాలిటీగా కనపడుతున్నాయి. సినిమాను టెక్నికల్‌గా కూడా నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లే ప్రయత్నం స్పష్టంగా తెలుస్తోంది. ఇక మొత్తానికి మరో క్రేజీ ఫన్ డ్రామా టాలీవుడ్ నుంచి రాబోతుంది అనిపిస్తుంది. ఇక ఈ సినిమాకి ఆర్ ఆర్ ధృవన్ సంగీతం అందించగా వైరా ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

# మరో ఓటీటీలోకి ‘ఆ ఒక్కటీ అడక్కు’ స్ట్రీమింగ్ ఎక్కడంటే!



మూవీ న్యూస్,12 జూన్ (కెరటం న్యూస్): అల్లరి నరేశ్ హీరోగా నటించిన వినోదాత్మక చిత్రం ‘ఆ ఒక్కటీ అడక్కు’. గతేడాది విడుదలైన ఈ సినిమా ఇప్పుడు మరో ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చింది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతోన్న ఈ సినిమా నేటినుంచి ఈటీవీ విన్‌లోనూ అందుబాటులోకి వచ్చింది. ఈ చిత్రంతో మల్లి అంకం దర్శకుడిగా పరిచయమయ్యారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటించగా.. జెమీ లివర్, వెన్నెల కిషోర్, తదితరులు కీలకపాత్రలు పోషించారు.